# దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 29 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 7



# సర్ పై భగ్గుమన్న అధికార పక్షం

- ఓట్ల చోరీకి నిరసనగా ఖమ్మం ధర్నా చౌక్‌లో కాంగ్రెస్ మహా ధర్నా
- సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం
- రాజీనామాకు డిమాండ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఏఐసీసీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం ధర్నా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఈ మేరకు అధికారులకు మెమొరాండం సమర్పించారు.ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘాలఅధ్యక్షులు కొత్త సీతారాములు,దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య,మొక్క శేఖర్ గౌడ్,అసిఫ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్నతీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు.ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో

మిగతా 5 లో...

# టాస్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి




- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అక్టోబర్ 11 నుంచి 17 వరకు పరీక్షలు
- జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 537 మంది పదో తరగతి, 411 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో అక్టోబర్ 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో టాస్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం రెండు పరీక్షా కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సెస్సీ పరీక్షలకు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌ను, ఇంటర్మీడియట్ పరీక్షలకు జీహెచ్‌ఎస్ రికాబ్ బజార్ పాఠశాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు

మిగతా 5 లో...

# హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తప్పనిసరిగా హాస్టళ్లలోనే ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఇకపై ఏ రాత్రి అయినా ఆకస్మిక తనిఖీలు
- అధికారి అందుబాటులో లేకుంటే సస్పెన్షన్
- విద్యార్థుల సంక్షేమం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు
- సూపర్వైజింగ్ అధికారులు వారానికి రెండు హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలి
- రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ



ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తప్పనిసరిగా సంబంధిత హాస్టళ్లలోనే అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం కంటే ముఖ్యమైనది మరొకటి లేదని,

మిగతా 2 లో...

# రేబిస్ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్‌నే ప్రధాన మార్గం
- నషా ముక్త్ భారత్‌పై ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్, అధికారులు
- అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం 2026 పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రేబిస్ వ్యాధి నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులకు నిర్వహించిన రేబిస్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రేబిస్ వైరస్ వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధి అని, ప్రధానంగా సోకిన జంతువుల కాటు ద్వారా మనుషులకు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. సరైన సమయంలో

మిగతా 2 లో...

## కపిల్ చిట్‌ఫండ్ లో అంతా మోసం.?

- చిట్టీ కట్టినా.. చెల్లింపు కోసం కన్నీళ్లే!
- పాట పాడి 16 నెలలు గడిచినా రూ.7 లక్షలు అందని వేదన
- అధిక పెనాల్టీలు, కొర్రీల పేరుతో కాలయాపన చేస్తు న్నారంటూ బాధితుడు అర్వపల్లి రామ్మోహన్ రావు అండ్ రేవంత్ ఆరోపణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అవసరానికి ఆదుకుంటుంది.కష్టకాలంలో ఆసరాగా నిలుస్తుంది" అనే నమ్మకంతో చెమటోడ్చి సంపాదించిన కష్టార్జితాన్ని కపిల్ చిట్ ఫండ్ లో దాచుకుంటే, చివరకు ఆ కుటుంబానికి గుండెకోతే మిగిలింది. ఆపదలో ఆదుకోవాల్సిన డబ్బుల కోసం నెలల తరబడి కాళ్ళరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడమే కాకుండా, రకరకాల కొర్రీలు పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారని ఇల్లందుకు చెందిన అర్వపల్లి రామ్మోహన్రావు, రేవంత్ కన్నీటి పర్యంతమయ్యారు.సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు రామ్మోహన్రావు తన ఆవేదనను వెలిబుచ్చారు. కపిల్ చిట్ ఫండ్ ఇల్లందు బ్రాంచ్ లో రూ. 15 లక్షల విలువైన రెండు చిట్టీలు వేసి, క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూ వచ్చామని తెలిపారు. అయితే, ఒకసారి బ్రాంచ్ మేనేజర్ కి కట్టిన డబ్బులను సంస్థ ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేసి, తిరిగి తనపైనే భారీగా పెనాల్టీ విధించారని వాపోయారు. ఈ అన్యాయాన్ని గట్టిగా నిలదీసినందుకు, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇల్లందు బ్రాంచ్ నుండి ఖమ్మం బ్రాంచ్ కు మార్చేసి, తనకు తెలియకుండానే మరో ఇద్దరిని షూరిటీలుగా చేర్చుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా, తను పాడని మరో చిట్టీ నుండి పాడిన చిట్టీకి డబ్బును అనధికారికంగా బదిలీ చేశారని, ఖాళీ కాగితాలపై నోటీసుల పేరుతో నాటకమాడుతూ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టీ పాడి 16 నెలలు గడుస్తున్నా, రావాల్సిన రూ. 7 లక్షల పైకాన్ని (వడ్డీతో సహా) చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని కన్నీరు మున్నీరయ్యారు. కపిల్ చిట్ ఫండ్ యాజమాన్యం తీరుపై ఇప్పటికే చిట్ రిజిస్ట్రార్,జిల్లా రిజిస్ట్రార్, ఐజీ, డిఐజీ లకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి, తనకు రావాల్సిన డబ్బులను వడ్డీతో సహా ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.తక్షణమే న్యాయం జరగకపోతే,కపిల్ చిట్ ఫండ్ వల్ల నష్టపోయిన మిగతా బాధితులను, తమ కుటుంబ సభ్యులను కలుపుకొని ఖమ్మం చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తప్పనిసరిగా హాస్టళ్లలోనే ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)



విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్‌కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల వద్ద హాస్టల్ వెల్ఫేర్ అధికారులు అందుబాటులో లేకపోవడం వల్లే అనేక సమస్యలు వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

ఇకపై జిల్లాలో ఏ రాత్రి అయినా ఏ హాస్టల్‌నైనా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, తనిఖీ సమయంలో సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారి అక్కడ అందుబాటులో లేకుంటే వెంటనే సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్ వెల్ఫేర్ అధికారి తప్పనిసరిగా సంబంధిత హాస్టల్ లోనే ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**వారానికి రెండు హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు**

సూపర్వైజింగ్ అధికారులు వారానికి కనీసం రెండు హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలకు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని హాస్టళ్లకే పరిమితం కాకుండా జిల్లా అంతర్గత ప్రాంతాల్లోని హాస్టళ్ల నుంచి తనిఖీలు ప్రారంభించాలని సూచించారు.ఇకపై తాను కూడా రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని దాచాల్సిన అవసరం లేదని, తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**నాణ్యమైన ఆహారమే అందించాలి**

ప్రతి హాస్టల్ పరిధిలో వంట సిబ్బంది నిబంధనలను సక్రమంగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, శుచికరమైన, రుచికరమైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.హాస్టళ్లకు సరఫరా అయ్యే ఆహార పదార్థాల నాణ్యతను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.

నాణ్యత లేని ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని, నాణ్యత సరిగా లేకుంటే వాటిని వెంటనే తిరిగి పంపించాలని స్పష్టం చేశారు.అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న వంట సిబ్బంది, ఇతర సిబ్బందిలో ఎవరైనా విధులను సక్రమంగా నిర్వహించకపోతే వారిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**కీలక సమస్యలకు యాక్షన్ టేకన్ రిపోర్ట్ తప్పనిసరి :**

తనిఖీల సమయంలో కీలకమైన సమస్యలను గుర్తించిన అనంతరం వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకన్ రిపోర్ట్ తప్పనిసరిగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యలను గుర్తించడంతోనే సరిపెట్టకుండా, వాటి పరిష్కారం పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని సూచించారు.హాస్టల్‌లో వంట సిబ్బంది, ఇతర సిబ్బందికి సెలవులు ఇచ్చే విషయంలో సమన్వయంతో వ్యవహరించాలని, అవసరమైన సమయంలో సిబ్బంది అందుబాటులో లేకుండా చేసే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**అవసరమైన సౌకర్యాలకు వెంటనే ప్రతిపాదనలు**

విద్యార్థుల సౌకర్యార్థం హాస్టళ్లలో ఏవైనా వస్తువులు లేదా ఇతర సదుపాయాలు అవసరమైతే వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ పరిధిలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేసి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

**మన పిల్లల మాదిరిగానే గురుకులాల నిర్వహణ :**

విద్యార్థుల సంక్షేమం కంటే ముఖ్యమైనది మరొకటి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మన పిల్లలు ఉంటే ఎలా ఉండాలని మనం కోరుకుంటామో,అదేవిధంగా గురుకులాలను కూడా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రతి హాస్టల్‌లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన,ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

**ప్రతి నెల రెండు రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు**

ప్రతి నెల రెండవ, నాలుగవ బుధవారం సంబంధిత గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీకి చెందిన పారిశుధ్య బృందం సంబంధిత గురుకుల విద్యాసంస్థకు వచ్చి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి,మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫిరంగి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)



చికిత్స అందకపోతే రేబిస్ మరణానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే కుక్కలకు దూరంగా ఉండాలని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు.కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో బాగా శుభ్రంగా కడగాలని, అనంతరం ఎలాంటి ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్ అత్యంత ముఖ్యమైన మార్గమని తెలిపారు. జ్వరం, తలనొప్పి,నీటిని చూసినా లేదా తాగేందుకు ప్రయత్నించినప్పుడు భయం (హైడ్రోఫోబియా), గాలికి భయం (ఏరోఫోబియా), అసహజ ప్రవర్తన వంటి లక్షణాలు రేబిస్‌లో కనిపించే అవకాశం ఉందని వివరించారు.సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న రేబిస్ అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలకు రేబిస్ వ్యాధి, నివారణ చర్యలు,వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రేబిస్‌ను నివారిద్దాం ప్రాణాలను కాపాడు కుందాం అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.

**నషా ముక్త్ భారత్‌పై ప్రతిజ్ఞ**

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తో పాటు అదనపు కలెక్టర్లు,అధికారులు నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ**

అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం–2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ది ఏజ్ of లాంగేవిటీ రేథింకింగ్ సిస్టంస్ ఫర్ లాంగర్ లివ్స్ అనే ఇతివృత్తంతో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు సీనియర్ సిటిజన్స్ వెల్–బీయింగ్ అండ్ ఎంపవర్‌మెంట్ వీక్–2026 నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 24న వారోత్సవాల ప్రారంభం, 25న సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం–సంక్షేమ దినోత్సవం, 26న వృద్ధాశ్రమాల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధులపై వేధింపుల నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 29న తరాల మధ్య అనుబంధం–అభ్యసన దినోత్సవం, 30న యాక్టివ్ ఏజింగ్,వెల్‌నెస్,ఇంటర్‌జెనరేషనల్ వాక్‌థాన్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వృద్ధుల సంక్షేమం, సాధికారతకు సంబంధించిన సహాయం కోసం ఎల్డర్‌లైన్ 14567ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు నోటిఫికేషన్

- అర్హులైన పట్టభద్రులం దరూ నమోదు చేసుకోవాలి
- తహసిల్దార్ లూథర్ విల్సన్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ):**వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఓటరు జాబితా తయారీకి ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. 2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించిన నేపథ్యంలో అర్హత కలిగిన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తిరుమలాయపాలెం తహసిల్దార్ లూథర్ విల్సన్ సూచించారు. భారత పౌరుడై, సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండటంతో పాటు 2026 నవంబర్ 1వ తేదీ నాటికి కనీసం మూడేళ్లకు ముందు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా నిబంధనల ప్రకారం సమానమైన విద్యార్హత పొందిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదుకు అర్హులని తెలిపారు. అర్హులైన వారు ఫారం–18ను పూర్తి చేసి 2026 నవంబర్ 6వ తేదీలోపు సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారులు లేదా నియమిత అధికారుల వద్ద సమర్పించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పట్టభద్రుల ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు కూడా తాజా జాబితా తయారీ ప్రక్రియలో భాగంగా నిర్దేశిత ఫారంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తుతో పాటు డిగ్రీ లేదా డిప్లొమా ధ్రువపత్రం అసలు ప్రతిని లేదా నిబంధనల ప్రకారం ధ్రువీకరించిన ప్రతిని జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకుని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తహసిల్దార్ లూథర్ విల్సన్ కోరారు. గ్రామాల వారీగా విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులు, ఇతర వివరాల కోసం ceotelangana.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

## హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ అభినందన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన 2000 బ్యాచ్ చెందిన 13 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కు ఆరుగురు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఏడుగురు బదిలీపై వెళ్ళనున్నారు.

## నున్న మాధవరావు మృతి మినీ ట్రాలీ యూనియన్ కు తీరని లోటు

- చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షులు, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు నున్నా మాధవరావు (83) సోమవారం ఉదయం శివైక్యం చెందిన విషయం అత్యంత విచారకరం.నున్నా మాధవరావు దశాబ్దాలుగా కార్మికులు, మినీ ట్రాలీ యూనియన్ సభ్యులు, పేద,సామాన్య వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన సీనియర్ నాయకులు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి  పేర్కొన్నారు.కార్మిక వర్గానికి ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం కృషి చేయడం, కార్మికులు మరియు యాజమాన్యాల మధ్య సమన్వయం కోసం పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.సుదీర్ఘకాలం కార్మిక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, తనదైన శైలిలో సేవలందించిన మాధవరావు మరణం కార్మిక లోకానికి, మినీ ట్రాలీ యూనియన్‌కు మరియు ఆయనను అభిమానులకు తీరని లోటు.నున్నా మాధవరావు మృతిపట్ల ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు, ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు, సహాయ కార్యదర్శి బాదే రమేష్,కోశాధ్యక్షులు తల్లాడ రమేష్,కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు మరియు సర్వ సభ్యులు  ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబ  సభ్యులకు,బంధువులకు,మిత్రులకు,యూనియన్  సభ్యులకు  తమ హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. నున్నా మాధవరావు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

## ఖమ్మం-ఇల్లందు రహదారిపై లోతైన గుంతలు

- తరచూ ప్రమాదాలు. వాహనదారుల్లో ఆందోళన



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి :** సింగరేణిమండల పరిధిలోని ఖమ్మం–ఇల్లందు ప్రధాన రహదారి కొమ్ముగూడెం,గాంధీపురం, సీతారాంపురం సమీపంలో గుంతలతో అధ్వానంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై పలుచోట్ల ఏర్పడిన లోతైన గుంతలు తరచు ప్రమాదాలకు కారణమవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంతలు సరిగ్గా కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి చాలా కాలం గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు పక్కకు మళ్లడంతో ఎదురుగా వచ్చే వాహనాలతో ఢీకొనే ప్రమాదం కూడా ఉంటోందని చెబుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చడంతో పాటు అవసరమైన చోట శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు,స్థానికులు  కోరుతున్నారు.ప్రమాదాలు  జరగకముందే అధికారులు రహదారి పరిస్థితిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గండ్లు పూడ్చి..రోడ్డు సౌకర్యం కల్పించాలి

- బుద్దారం-రాయగూడెం మధ్య నిలిచిన రాకపోకలు





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:**ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని వరదకు రోడ్డు కు గండి పడింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. దెబ్బతిన్న రహదారులను కాంగ్రెస్ నాయకులు ఇరగదిండ్ల నాగరాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...బుద్దారం–రాయగూడెం గ్రామాల మధ్య రహదారి వరదకు కొట్టుకపోయిందన్నారు. దీని వలన కట్టుకాచారం, రాయగూడెం, కొంగర, అప్పలనరసింహాపురం గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు నిలిచిపోయాన్నారు. బుద్దారం, రాజారాంపేట గ్రామాలకు చెందిన వారు జగ్గయ్యపేట రవాణా కు ఆటంకం కలుగుతుందన్నారు. అదే విధంగా వంతెన నిర్మాణం పూర్తైయినప్పటికీ అసౌకర్యంగా ఉండటం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బుద్దారం వాగు గండి పడ్డ ప్రదేశం కు మరమ్మతులు చేపట్టి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## సతీష్ చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ, శాంతి నగరం గ్రామానికి చెందిన హనుమకొండ సతీష్ (40) రిజర్వ్ ఆర్ ఐ గా నిజామాబాద్ లో విధులు నిర్వహిస్తూన్నారు. గత పది రోజుల క్రితం నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ లో విధి నిర్వహణలో ఉండగా రివాల్ వార్ మిస్ఫైరై ప్రాణాలు కోల్పోయారు. ఆయనదశదిన కార్యక్రమాలు సోమవారం తన స్వగ్రామమైన మండల పరిధిలోని శాంతినగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరై సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో వైరా ఏసిపి సారంగపాణి, సిఐ హనుమకొండ వెంకటేశ్వర్లు, సింగరేణి కాలరీస్ రిటైర్డ్ జిఎం హనుమకొండ వీరస్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,నర్సింగ్ శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్, అడపా పుల్లారావు, గేటు కారేపల్లి ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, చెరుకూరి నరసయ్య, మొట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఈసాల సందీప్, టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో – ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్ , కాటేపల్లి నవీన్ వివిధ పార్టీ లకు సంబంధించిన నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సతీష్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.





## గుండ్ల భూదేమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించిన పలువురు నాయకులు

**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి:**సింగరేణి మండలం,సీతారాంపురం గ్రామానికి చెందిన ఆత్మ డైరెక్టర్ గుండ్ల జగన్నాథం మాతృమూర్తి గుండ్ల బుదేమ్మ (80) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహం వద్ద రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సర్పంచ్ పొడుగు పెంటయ్య ,మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గేట్ కారేపల్లి ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు,టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్, మాజి ఉపసర్పంచ్ ఈసాల సందీప్ , పొడుగు అంజయ్య, గ్రామస్తులు,భూదే మ్మ మృతదేహానికీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆమే కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## అధ్యాపకుడు దుర్గాప్రసాద్ కు ఘన సన్మానం



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జపాన్ ఎడ్యుకేషన్ ఎక్స్పోజర్ కు సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు దుర్గాప్రసాద్ ను పంపింది.ఎక్స్పోజర్ కార్యక్రమమును విజయవంతంగా ముగించుకొని కళాశాలకు తిరిగి వచ్చిన సందర్భంగా సోమవారం కళాశాల ప్రధానాచార్యులు ఎన్.విజయ కుమారి అధ్యక్షతన కళాశాలలోఅభినందన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, విశ్రాంత ప్రిన్సిపాల్, కేఎస్ రామారావు, వాసిరెడ్డి శ్రీనివాస్,ఏనుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం,టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది దుర్గాప్రసాద్ ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జపాన్ దేశంలో మన విద్యార్థులు చదువుకోవడానికి ఉద్యోగాలు చేసుకోవడానికి అక్కడ ఉన్న వసతుల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యార్థులు అక్కడి వలె అభివృద్ధి పథంలోకి రావాలంటే అక్కడి వసతుల గురించి, విద్యార్థులు ఏ విధంగా చదువుకోవాలి అనే విషయాలను క్లుప్తంగా వివరించారు.కైజెన్, తొక్కతసు, ఇకీగాయ్, కింసుగి విధానాల ద్వారా మనం జపాన్ స్థాయిని పొందగలం అని వారికి కొన్ని మెలకువలలో తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ దుర్గాప్రసాద్ చేస్తున్న ప్రయోగాలు, పడుతున్న శ్రమను గుర్తించి తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ జపాన్ పంపారని ఇందువల్ల వారి బాధ్యత పెరిగిందని అభినందనలు తెలియజేశారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి** : నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే వ్యాసరచన, క్విజ్, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి. ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ, ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థ రహిత భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఎం.సమీనా కౌర్, ఎం.స్వాతి, జి.అరుణపూర్ణ, బి.రమ, బి.వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఛాతీ నొప్పి కేసులు: వెంటనే 108కు కాల్ చేయండి

- **జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ నజీరుద్దీన్**

**బోనకల్, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 29 న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ నజీరుద్దీన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌కు నమోదైన 8,08,755 అత్యవసర కేసుల్లో 22,699 (3%) గుండె సంబంధిత కేసులు నమోదయ్యాయన్నారు. ఇందులో నెలకు సగటున 1,892, రోజుకు సుమారు 62 ఛాతీ నొప్పి కేసులు నమోదవుతున్నాయనీ తెలిపారు. 31–60 ఏళ్ల వయస్సు వారు దాదాపు 60% కేసుల్లో ఉన్నారు. పురుషులు 53%, మహిళలు 47% గా నమోదయ్యారనీ,ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి గుండె సంబంధిత అత్యవసర లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే 108కు కాల్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. కావున ఛాతీ నొప్పిని నిర్లక్ష్యం, ఆలస్యం చేయకుండా 108కు కాల్ చేయాలని సూచించారు.

## విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు ఎంపికైన 42 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ విప్రో అనుబంధ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ కు తమ కళాశాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ రంగం వైపే కాకుండా కోర్ బ్రాంచ్‌లకు సంబంధించిన ఉద్యోగాల వైపు కూడా ఉద్యోగ అవకాశాలను అన్వేషించడం ద్వారా సమాజంలో సమతుల్యత పాటించవచ్చని సూచించారు. ప్రొడక్షన్, మ్యాను ఫ్యాక్చరింగ్ మరియు ఎలక్ట్రిక్ వాహనాలు వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. చెన్నయ్ మరియు బెంగుళూరు లో గల విప్రో సంస్థ ప్లాంట్‌లకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఈ.సి.ఈ.,ఈ.ఈ.ఈ., విభాగాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి హర్షం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైని ఉద్యోగానికి గాను ఎంపికైన విద్యార్థులకు 2.5 లక్షల వార్షిక ఆదాయం, పి.యఫ్, ఇన్సూరెన్స్ లతో పాటు ఇతర అలవెన్సులు అందుతాయని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కోర్ బ్రాంచ్‌లు మనుగడ కష్టకాలమైన ఈ రోజులలో కూడా తమ విద్యార్థులకు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలు దక్కించడంలో విజయం సాధించామని కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్‌కుమార్ తెలిపారు.ఎంబడెడ్ సిస్టమ్స్, వి.ఎల్.యస్.ఐ., డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై తమ కళాశాలలో అందించిన నిరంతర శిక్షణా తరగతులు ఈ విజయానికి తోడ్పడ్డాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా యన్. సవిత, డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ను దూరం పెట్టండి - కలలను దగ్గర చేసుకోండి

- **డ్రగ్స్ రహిత సమాజమే ఆరోగ్యమైన సమాజం**
- **కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ రాంప్రసాద్**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ, ర్యాలీ**




**బోనకల్, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** డ్రగ్స్ ను దూరం పెట్టండి – మీ కలలను దగ్గర చేసుకొండని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ , బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ అధ్యక్షతన, ముఖ్యఅతిథి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ రాం ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను ఉద్దేశిస్తూ డ్రగ్స్ సేవనం వల్ల ఆరోగ్యపరంగా ఎదుర్కొనే సమస్యలను, చదువుకు, ఉద్యోగం, కుటుంబ జీవితం దెబ్బతినే అవకాశం ఉంటుంది అని తెలిపారు. డ్రగ్స్ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది అని,డ్రగ్స్ కు దూరంగా ఉండటం యువత భవిష్యత్తుకు ఎంతో ముఖ్యం అని , యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, సమాజంలోని వ్యక్తులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్లను 14416 గురించి 1933 మరియు1908 గురించి అవగాహన కల్పించి , అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాల గురించి సంబధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీగా నిర్వహించి "డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు" , "డ్రగ్స్ ను దూరం పెట్టండి – కలలను దగ్గర చేసుకోండి," "యువత మేలుకుంటే – దేశం వెలుగుతుంది", "డ్రగ్స్ రహిత సమాజమే ఆరోగ్యకరమైన సమాజం". స్లోగన్స్ ద్వారా విద్యార్థులు ఉత్సాహంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు కళాశాల నోడల్ ఆఫీసర్ గుండ ప్రియ కుమార్ రెడ్డి,అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, మురళి కృష్ణ, యశోద, శాంతి ప్రియ, లైబ్రరీన్ మోహన్, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ, ఏ ఎన్ ఎం జి.సరస్వతి, ఆశా వర్కర్లు మరీదు లీలావతి, గంగుల విజయ లక్ష్మి, గద్దె తులసి విద్యార్థులు పాల్గొన్నారు.



## న్యాయ సేవాధికార సంస్థలో ఉద్యోగాల భర్తీ

- **చైర్మన్ నాగరాజు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ పరిధిలోని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ కార్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన ఏకీకృత వేతనంపై పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ ప్రకటన ద్వారా ఆఫీస్ అసిస్టెంట్ /క్లర్క్, ఆఫీస్ ప్యూన్ (మున్షీ/ అటెండెంట్) పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. ఆఫీస్ అసిస్టెంట్,క్లర్క్ (03 పోస్టులు) లకు డిగ్రీ అర్హతతో పాటు ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, డేటా ఎంట్రీ నైపుణ్యాలు ఉండాలని, ఆంగ్ల టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్ (45 w.p.m. స్పీడ్) ఉత్తీర్ణులై ఉండాలని, ఫైళ్ల నిర్వహణపై అవగాహన ఉండాలని, నెలకు రూ. 20,000 వేతనం అందించబడుతుందని చైర్మన్ అన్నారు. ఆఫీస్ ప్యూన్ మున్షీ,అటెండెంట్ 02 పోస్టులు లకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, నెలకు రూ. 15,000 వేతనం అందించబడుతుందని తెలిపారు. 01-09-2026 నాటికి అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల మధ్య ఉండాలని,ఎస్సీ , ఎస్టీ, బిసి, ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5సంవత్సరాలు,దివ్యాంగులకు 10 సంవత్సరాల వయోసడలింపు వర్తిస్తుందని చైర్మన్ తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సీల్ చేసిన కవరుపై దరఖాస్తు చేస్తున్న పోస్టు పేరును స్పష్టంగా పేర్కొంటూ చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఖమ్మం అనే చిరునామాకు కేవలం పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపించాల్సి ఉంటుందని, నేరుగా ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని చైర్మన్ అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు తేదీ.17-10-2026 సాయంత్రం 5.00 గంటలలోగా అందాలని, గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు, అలాగే తపాలా,కొరియర్ ఆలస్యానికి కార్యాలయం బాధ్యత వహించదని అన్నారు.ఎంపిక ప్రక్రియ, రాత పరీక్ష,స్కిల్ టెస్ట్,మౌఖిక పరీక్షల తేదీల వివరాలను కేవలం ఖమ్మం జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే తెలియజేస్తారని, వ్యక్తిగత సమాచారం పంపబడదని,పోస్టుల ఎంపికపై నిర్ణయం పూర్తిగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ దే తుది నిర్ణయమని ఆ ప్రకటనలో చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ పేర్కొన్నారు.

## బార్ లైసెన్స్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

- **జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానయ్య**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ ఎక్సైజ్ రూల్స్ 2005 ప్రకారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఒక (01) 2బి బార్ ఏర్పాటుకు సంబంధించి ప్రియర్ క్లియరెన్స్ మంజూరు కోసం ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యస్. జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఉత్తర్వుల మేరకు ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అన్నారు. దరఖాస్తు రుసుము ఒక లక్ష రూపాయలు వుంటుందని,దరఖాస్తులు 12.10.2026 లోగా సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వారి కార్యాలయం, ఖమ్మం, ఉప కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి కార్యాలయం, ఖమ్మం,కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ కార్యాలయంలో సమర్పించవచ్చునని తెలిపారు. ఇతర పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ tgbcl.telangana.gov.in ను చూడగలరని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పి ఆర్ సి సిపిఎస్ రద్దు మరియు పెండింగ్ బిల్లుల విడుదలయ్యే వరకు పి ఆర్టియు పోరాటం కొనసాగుతుంది

- పి ఆర్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు
- ఘనం గా జరిగిన పి ఆర్టియు మధిర మండల శాఖ సర్వ సభ్య సమావేశం





**మధిర ప్రజా జ్యోతి** మధిర మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ముందుగా మండల ప్రధాన కార్యదర్శి పోలే సుధాకర్ ప్రధాన కార్యదర్శి సంఘ కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టగా చర్చ అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావు మాట్లాడుతూ పిఆర్సి పెండింగ్ డిఎ లు, మరియు సిపిఎస్ రద్దు పై ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల భారీ ఎత్తున ధర్నా నిర్వహించామని హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద కూడా వేలాది మంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహించామని జేఏసీ ఉమ్మడి పోరాటంలో కూడా పి ఆర్టియు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రెండు డిఎ ల పైన స్పష్టత వచ్చిందని , పి ఆర్ సి సిపిఎస్ రద్దు తదితర అంశాలపై ప్రభుత్వ పెద్దల మాట నిలుపుకోకపోతే భవిష్యత్తులో పి ఆర్టియు తన పోరాటాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పి ఆర్టియు రాష్ట్ర జిల్లా శాఖలు ఇచ్చే ప్రతి పిలుపులో అత్యధిక సంఖ్యలో మధిర మండలం నుండి ఉపాధ్యాయుల హాజరవటం సభ్యత్వంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్న మధిర మండల శాఖను జిల్లా శాఖ అభినందిస్తున్నామని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు యలమద్ది వెంకటేశ్వర్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జి విజయ అమృత్ కుమార్, టి రత్నకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు తూమాటి కృష్ణారెడ్డి, రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

# టాస్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 537 మంది ఎస్సెస్సీ, 411 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ దుకాణాలను పరీక్షల సమయంలో మూసివేయించాలని, పరీక్షలు జరిగే సమయంలో 163 బీఎన్ఎస్‌ను అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షా సమయాల్లో పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు త్రాగు నీటి సదుపాయం కల్పించాలని సూచించారు.పరీక్షలు పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం ఎలాంటి ఆలస్యం లేకుండా స్పీడ్ పోస్టు ద్వారా సంబంధిత అధికారులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం

- నాగులవంచలో ఘనంగా పోషణ మాసం



**చింతకాని ప్రజాజ్యోతి సెప్టెంబరు 28:** పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో అంగన్వాడీ సెంటర్–4లో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ నారగాని రాంబాయితో పాటు సూపర్‌వైజర్ కె. సత్యవతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం, పోషక విలువల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. గర్భధారణ నుంచి శిశువు రెండేళ్ల వయస్సు పూర్తయ్యే వరకు తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఈ సమయంలో తల్లి, శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఐరన్ సమృద్ధిగా లభించే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు తదితర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నారగాని రాంబాయి సూచించారు. చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడంతో పాటు వారి ఎదుగుదల, ఆరోగ్యం, పోషకాహారంపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ వహించాలని కోరారు.వేడుకగా శ్రీమంతం, అక్షరాభ్యాసం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసన కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చిన్నారులు, తల్లులు, గర్భిణీలు పాల్గొనడంతో కేంద్రంలో సందడి నెలకొంది.కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, వైద్యులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వీవో సభ్యులు, ఆయాలు, గ్రామ పెద్దలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ పై భగ్గుమన్న అధికార పక్షం



(మొదటి పేజీ తరువాయి...)

అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించరాదని, ప్రతి అభ్యంతర దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు.రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా చూడటానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్,ఆత్మ కమిటీ చైర్మన్లు మట్టూరి వేంకటేశ్వరరావు,దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, కర్నాటి కోటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్లు వెన్నుపూసల సీతారాములు,మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,మిక్కిలినేని మంజుల నరేంద్ర, లకవత్ సైదులు నాయక్,ముక్తార్,కమర్తపు మురళి,పల్లెబోయిన భారతి చంద్రం,పైడిపల్లి సత్యనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ ఏలూరి రవికుమార్ మరియు డివిజన్ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు , బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ప్రజాస్వామిక వాదులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన శ్రేణులు అందరికి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.

# పోషక మాసం సందర్భంగా ఘనంగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్న కార్యక్రమాలు





**మధిర ప్రజా జ్యోతి** పోషక మాసం సందర్భంగా మధిర సెక్టార్–3 పరిధిలోని 21 అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం జిలుగుమాడు గ్రామంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్న కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష–వెంకట రవి పాల్గొని గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీమంతాలు చేసిన మహిళలకు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరావు చీరల బహుకరించినారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పాటించాలని, చిన్నారులకు సమతుల్య ఆహారం అందించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీడీపీఓ కృష్ణశ్రీ మాట్లాడుతూ, పోషక మాసం ఉద్దేశం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంచడమేనన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను వైద్య సిబ్బంది సూచన మేరకు తీసుకోవాలని సూచించారు. బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా పౌష్టికాహారం అందిస్తూ వారి ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, చిన్నారుల ఎదుగుదల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ కృష్ణశ్రీ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, సత్యవతి, పోషక అభియాన్ సితార, ఏఎన్ఎం లక్ష్మి తిరుపతమ్మ, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర ప్రజా జ్యోతి** విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతో పాటు ఏదో ఒక క్రీడను ఎంచుకొని సాధన చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పేర్కొన్నారు.మధిర టీవీఎం పాఠశాలలో సోమవారం గర్ల్స్ క్రీడా పోటీల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు శారీరక,మానసిక ఉల్లాసానికి,కెరీర్ ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు.విద్యార్థుల్లోని ప్రత్యేక ప్రతిభను సకాలంలో గుర్తించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు మరియు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం తోడైతే విద్యార్థులు ఏ రంగంలోనైనా అద్భుతాలు సృష్టించగలరని అన్నారు.ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఉదాహరణను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పీవీ సింధు క్రీడల్లో రాణించి దేశంలోని మహిళలందరికీ గర్వకారణంగా నిలిచారని,అదే స్ఫూర్తితో ఇక్కడ ఉన్న విద్యార్థినిలు కూడా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం వివిధ విభాగాలలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఆమె బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నగరికంటి రాజేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,అంజన బాబు,ప్రవీణ్ రెడ్డి,పీఈటి చిన్ని, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలం పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు గా మదన్మోహన్ రెడ్డి బాబురావు లు ఏకగ్రీవ ఎన్నిక




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పి ఆర్టియు ఎర్రుపాలెం మండలం సర్వసభ్య సమావేశం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ మెంబర్స్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా జి చిన్నప్ప మండల అధ్యక్షులు గా బొగ్గుల మదనమోహన్ రెడ్డి ను మండల ప్రధాన కార్యదర్శిగా మారపాక బాబురావు ను అసోసియేట్ అధ్యక్షుడు ఎన్ లుక్య ఉపాధ్యక్షులు కే రాఘవ మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు పి నాగమణి మహిళా ఉపాధ్యక్షులు వై.భవాని కార్యదర్శులు గా వి శ్రీనివాస్ రెడ్డి రమేష్ షేక్ షాజహాన్ మహిళా కార్యకర్తలు ఎల్.రత్నశ్రీ, కనకదుర్గ జిల్లా కౌన్సిలర్లు రమణయ్య , ఎస్.కె రమేష్ మండల నూతన కమిటీ (2026-29) సంవత్సరానికి ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులుగా సిహెచ్ రవికుమార్ కె.సత్యనారాయణరెడ్డి పి.సుధాకర్ లు పాల్గొని పి ఆర్ సి ని ను వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి మురళీమోహన్రావు మాట్లాడుతూ నూతన పిఆర్టియు మండల కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గురునాథ్ రెడ్డి జిల్లా బాధ్యులు శెట్టిపల్లి సంగిరెడ్డి నాగరాజు మండల పిఆర్టియు సభ్యులు నాగభూషణ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి వెంకట్ నారాయణ సాంబయ్య శివకుమార్ గోపికృష్ణ రేణుక నరసింహారావు రాధా రుక్మిణి గోపిరెడ్డి యామిని అప్పిరెడ్డి శ్రీనివాసరావు రామారావు, వెంకటేశ్వర్లు మధుసూదన్ రెడ్డి పద్మజ శ్రావణి కీర్తి అల్లు విజయ నాగమణి జయంతి యశోద వస్తలా దేవి టి వెంకటేశ్వరరావు నాగరాజు ఎల్ .శ్రీనివాస్ రెడ్డి ఫిలిప్పు యమునా నిహాలు మేరీ మంజు అశోక్ రెడ్డి ప్రభాకర్ డి వెంకటేశ్వరరావు లింగం సతీష్ గుడిపూడి శ్రీనివాస్ రావు నాగరాజు బి బి రాజు శ్రీలత లింగయ్య సుధారాణి తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు



## పట్టభద్రుల ఓటు నమోదుకు బీఆర్ఎస్ పిలుపు

- అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** ఖమ్మం–నల్లగొండ–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఎర్రుపాలెంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు కోసం ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు, డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫొటో, మొబైల్ నంబర్ అవసరమని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు వెంటనే నమోదు చేసుకోవడంతోపాటు, తమ పరిసరాల్లోని ఇతర పట్టభద్రులను కూడా ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు గూడూరు రమణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కుడుముల మల్లికార్జునరెడ్డి, బొర్ర నరసింహారావు, సంక్రాంతి కృష్ణారావు, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, గద్దల శ్రీనివాసరావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:** పౌర హక్కులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండలం లోని బోదులబండ లో సోమవారం పౌరహక్కుల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ పౌరుడు తన హక్కులతో పాటు, బాధ్యతలను కూడ తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. పౌరహక్కుల యెక్క ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య. సర్పంచ్ కట్టేకోల నాగార్జున, ఏఎస్సై కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ప్రజావాణి

- సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్




**కల్లూరు, సెప్టెంబర్ 28 : ప్రజా జ్యోతి** కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిశీలించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు వినతులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అదే యాదవ్ ఆదేశించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని హక్కును చేర్చుకున్న అన్నా ఫౌండేషన్

- మానవతా దృక్పథం చాటిన మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి



**చింతకాని ప్రజాజ్యోతి సెప్టెంబర్ 28:** మండలం నాగులవంచ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో హెచ్, పి, పెట్రోల్ బంక్ సమీపంలో మతిస్థిమితం లేని వ్యక్తి సంచరిస్తున్నట్టు స్థానికులు గుర్తించారు. వెంటనే అక్కడ ఉన్న స్థానిక రైతులు గమనించి. నాగులవంచ గ్రామ పెద్దలకు సమాచారం ఇచ్చారు. గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న చింతకాని ఎస్సై జి నరేష్ నాగులవంచ గ్రామానికి చేరుకొని పోలీసుల మరియు గ్రామ పెద్దల సమక్షంలో అన్న ఫౌండేషన్ వారికి మాచారం ఇచ్చి సదరు వ్యక్తిని అప్పగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్ఐ జి నరేష్ మరియు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,నాగులవంచ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం. హేచ్చ మంగపతి రావు, సిరిసేని బాబు, వంకాయలపాటి శ్రీను, కొల్లి సైదులు, జల్ల నాగేశ్వరరావు, ఆవుల విక్రం,మరియు పోలీస్ సిబ్బంది,స్థానిక గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## పిల్లలు ఎదుగుదలకు పోషకాహారం ఎంతో మేలు

- అంగన్వాడి సూపర్వైజర్ మధులత



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాస ఉత్సవాలను సోమవారం అంగన్వాడి టీచర్స్ నంద్రు ఝాన్సీ జిల్లెల్ల పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంగన్వాడి సూపర్వైజర్ మధులత మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. పాలు గుడ్లు ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతి రోజూ తీసుకోవాలని పిల్లలు ఎదుగుదల ప్రతినెల గమనిస్తూ ఉండాలని పిల్లలకు జంక్ ఫుడ్స్ కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉంచాలని సహజ సిద్ధమైన ఆహారాన్ని పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు తల్లులు తీసుకుంటే ఆరోగ్యానికి మేలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి ఉపాధ్యాయులు నంద్రు ఝాన్సీ జిల్లెల్ల పద్మావతి పోషకహార మాస ఉత్సవంలో భాగంగా పోషకాల తో కూడిన వివిధ వంటకాలను ప్రదర్శించారు. చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కీర్తి అంగన్వాడీ ఆయా బొబ్బిళ్ళ పాటి శిరీష తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సమస్యల తీరు మారింది...?

- జన్ జీ ఆందోళనల నుంచి ప్రజా ఉద్యమం
- ఐక్యత, ఐక్యకార్యాచరణ దిశగా అడుగులు
- కమ్యూనిస్టు సిద్ధాంతమే బలమైనది
- నక్సలిజం అంతం కాలేదు
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఐఎఫ్టియు జాతీయ నేత ప్రసాద్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారతదేశంలో సమస్యల తీరు మారిందని ఒకప్పుడు ఆకలి ప్రధాన సమస్యగా ఉండేదని ఇప్పుడు పలు రకాల సమస్యలు భారతీయ సమాజాన్ని ఇబ్బందికర పరిస్థితులకు నెట్టివేస్తున్నాయని ఐఎన్టియు జాతీయ నాయకులు పి.ప్రసాద్ తెలిపారు. దేశంలో ఫాసిస్టు పాలన సాగుతుందని దీని అంతం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించబడాలని ప్రజలను సంసిద్ధులను చేయాలని ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మోటివేటర్ వ్యవహరించగా సభా అధ్యక్షులుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం వ్యవహరించగా ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ హాజరయ్యారు. భారతదేశంలో ప్రస్తుతం నెలకొన్న సామాజిక, ఆర్థిక పరిస్థితులను వివరించడంతో పాటు జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఉత్పత్తి కారకులైనటువంటి రైతులు, కార్మికులు ఆందోళన బాటపట్టారని రైతులు ఒక చారిత్రాత్మక ఉద్యమం చేశారని ఇప్పుడు ప్రజా స్వామిక శక్తులు సైతం సమీప భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావాలన్నారు.

గత కొంత కాలంగా నేటి తరం తరగతి గదులకో, కార్యాలయాకో పరిమితం అవుతుందని ప్రచారం జరిగిందని సామాజిక స్పృహ లేని తరంగా ముద్ర పడుతున్న సమయంలో జన్ జీ ఉద్యమం ఇవాళ ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుందన్నారు.

ఇది వర్తమాన రాజకీయాలలో గొప్ప మలుపు అని కేవలం నీట్ ప్రశ్నాపత్రం లీక్ ద్వారానే జన్సీ ఉద్యమం రాలేదని దీనికి ఒక సామాజిక కోణం కూడా ఉందని ప్రసాద్ తెలిపారు. పెరిగిన నిరుద్యోగం, గాడి తప్పిన ఆర్థిక పరిస్థితులు, కార్పోరేటీకరణ జన్ జీపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. జన్ జీ ఉద్యమాన్ని స్వాగతిస్తున్నామని వామపక్షాలు సమన్వయం చేసుకుని ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఇది ఒక కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు.ఎన్నికల కమిషనర్ విషయంలోనూ 48 గంటల తర్వాత ఆందోళనకు పూనుకుంటామని జన్ జీ ప్రకటించిందని ఇది ఆందోళన నుంచి ప్రజా ఉద్యమంగా మారాలని ప్రసాద్ ఆకాంక్షించారు. వామపక్ష సిద్ధాంతం బలమైనదని దానికి మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. బతుకు నేర్పిన ఉద్యమం వామపక్ష ఉద్యమం అని ఆయన తెలిపారు.ఉద్యమ చీలికలపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ ఏ చీలిక అయినా ఉద్యమాన్ని బలహీన పరుస్తుందని సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ భావస్వరూప కలిగిన పార్టీలను ఐక్యం చేసే పనిలో ఉందని ఇది సాధ్యం కాని పక్షంలో ఐక్య కార్యాచరణ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.భారతదేశంలో ఉత్పత్తి పెరిగి వినియోగం తగ్గుతుందని ఇది అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. అమెరికా లాంటి దేశాలు తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని దేశంపై ఒత్తిడి తేస్తున్నాయని రానున్న కాలంలో ఈ దిగుమతులు వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల పైన తీవ్ర ప్రభావం చూపనున్నాయన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ రంగంలో కార్పొరేట్లు ప్రవేశించిన ఇంకా కార్పొరేటీకరణ జరగలేదని భవిష్యత్తులో ఈ ప్రమాదం పొంచి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ఆర్థిక,ఎదుగుదల సుద్ద అబద్ధమని ఇది కేవలం అంకెల గారడీ తప్ప మరొకటి కాదన్నారు.

సంపద కలిగిన వారు మరింత సంపన్నులు అవుతుంటే పేదలు మరింత పేదలు అవుతున్నారని దీని సరాసరి లెక్కలే ఇప్పుడు ఆర్థిక ఎదుగుదలగా ప్రసాద్ అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా మావోయిస్టు పార్టీ అంతం కాలేదని దానికి భవిష్యత్తు ఉందన్నారు.

ప్రజలను భౌతికంగా పోరాటాలకు సిద్ధం చేయకుండా చేపట్టే ఏ పోరాటం విజయం సాధించదన్నారు. పాలకులు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంసిద్ధులను చేసేందుకు వామపక్షాలు కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. గతంలో పెట్టుబడి దారుల మధ్య పోటీ లేదని టాటా బిర్లా లాంటి వస్తు ఉత్పత్తిలో ఉంటే అంబానీ,అదానీ లాంటి అఉత్పాదక రంగాలలో ఉండి ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారన్నారు. పెట్టుబడిదారి వర్గాల మధ్య పోటీ నెలకొందని ఆయన తెలిపారు.

రెండు దశాబ్దాల క్రితం నుంచి ఉన్న ఆలోచనలకు గత కొన్ని నెలలుగా దేశ యువతంలో వచ్చిన ఆలోచనలకు మధ్య స్పష్టమైన తేడా ఉందని ఉదాసీన వైఖరి నుంచి ప్రశ్నించే తత్వం వైపు యువత అడుగులు వేస్తుందని దీనిని అన్ని పార్టీలు, సామాజిక శక్తులు స్వాగతించాలన్నారు.

## ఎదులాపురం మున్సిపాలిటీలో...చికెన్ వేస్ట్ తరలింపునకు 30న బహిరంగ వేలం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చికెన్ షాపుల నుంచి వెలువడే చికెన్ వేస్టను తరలించేందుకు ఈనెల 30న మున్సిపాలిటీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్‌కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈనెల 30న ఉదయం 10.30 గంటలలోపు మున్సిపాలిటీ కార్యాలయానికి హాజరై బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని కమిషనర్ సూచించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కల్లూరు, సెప్టెంబర్ 28: ప్రజా జ్యోతి** చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని యజ్ఞ నారాయణపురం పంచాయతీ అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఉప సర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి భోజనం ప్రతి పేద బిడ్డకు అందేలా చూడాలని అన్నారు లబ్ధిదారులకు పౌష్టికాహారం సక్రమంగా చేరేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు రక్తహీనత నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సామూహిక శ్రీ మంతాల వేడుకలు నిర్వహించారు ప్రీస్కూల్ కు పంపించి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్లు కరుణ, నిర్మల జ్యోతి, ఆశా కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, చిన్నారులు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

## కామేపల్లి మండలంలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మించాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీను



**కామేపల్లి ప్రజా జ్యోతి28** కామేపల్లి మండలంలో సేవాలాల్ మహారాజ్ గుడికి స్థలం కేటాయించి గుడి నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోదావరి శ్రీను ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని కలిసి గ్రీవెన్స్ డే లో మెమరాండం అందించారు ఈ సందర్భంగా కామేపల్లి మండలంలో 24 గ్రామపంచాయతీలో 59 శివారు గ్రామంలో అత్యధిక మెజార్టీగా ఉన్న గిరిజన ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మించాలని స్థలం కామేపల్లి హెడ్ క్వార్టర్స్ లో 13 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి కలదు కావున ఈ మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సహకరించి లంబాడీల ఆరాధ్య దైవమైనటువంటి సేవాలాల్ మహారాజ్ మేరా మా యాడి గుడి కట్టించే విధంగా అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన అందరిని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జరపల రామ్ సింగ్ పాల్గొన్నారు

## నేటి నుంచి బోనకల్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బోనకల్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో విద్యుత్ లైన్ల విస్తరణ పనులు చేపట్టనున్నందున, క్రింద పేర్కొన్న తేదీలు మరియు పాలు ప్రాంతాల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. తేదీలు విద్యుత్ లైన్ల విస్తరణ పనులు చేపట్టే ప్రాంతం 29.09.2026 రైల్వే గేటు వద్ద నుండి సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఇంటి వరకు, 30.09.2026 సర్పంచ్ ఇంటి నుండి బోనకల్ సినిమా హాల్ సెంటర్ వద్ద నవరస ఫుడ్ హోటల్ వరకు, ఆళ్లపాడు రోడ్డు నుండి సొసైటీ ఆఫీస్ వరకు 01.10.2026 రైల్వే గేటు షాజహాన్ పాన్ షాప్ నుండి భూమాత పెస్టిసైడ్స్ షాపు వరకు మరియు రైల్వే స్టేషన్ రోడ్డు నుండి ఖమ్మం రోడ్డు హనుమంతు హోటల్ వరకు 02.10.2026 భూమాత పెస్టిసైడ్స్ షాపు నుండి సినిమా హాల్ వరకు మరియు దుర్గారావు గారి పాత ఇనుపు షాపు వరకు. పై తేదీలలో పేర్కొన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బోనకల్ విద్యుత్ శాఖ వారు తెలిపారు. కావున బోనకల్ ప్రజలు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ వారు కోరారు.

## చెన్నూరు బడులకు స్ఫూర్తి చేయూత

- రూ.3.40 లక్షల విలువైన 50 ద్వి విద్యార్థి డెస్క్ బెంచ్ ల అందజేత




**కల్లూరు, సెప్టెంబర్ 25: ప్రజా జ్యోతి** విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యంతో కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డెస్క్ బెంచీలు అందించారు. ఎన్ డబ్ల్యుఏ ఆశ్రయ (అమెరికా) ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో మొత్తం రూ.3,40 లక్షల విలువైన 50 ద్వి విద్యార్థి డెస్క్ బెంచీలను ఆయా పాఠశాలలకు అందజేశారు. చెన్నూరు పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులు బెంచీలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు వి. ఝాన్సీ రాణి రెండు వారాల క్రితం స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టి కేవలం 15 రోజుల్లోనే బెంచీలను సమకూర్చారు. దీంతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్ డబ్ల్యుఏ ఆశ్రయ ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందించిన బెంచీలలో చెన్నూరు ఎంపీపీఎస్ పాఠశాలకు 12, ఎంపీపీఎస్ చెన్నూరుకు 15, ఎంపీపీఎస్ వెంకటాపురానికి 14, ఎంపీపీఎస్ రావికంపాడు 5 కల్లూరు జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల సముదాయ పరిధిలోని ఎంపీపీఎస్ అడవి బోడు మల్లె పాఠశాలకు 4 చొప్పున కేటాయించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చుని చదువుకునేందుకు డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయడం పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నల్లజాల కిషోర్, చెన్నూరు పాఠశాలల సముదాయ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధు, చెన్నూరు హేబిటేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్నం అప్పారావు, మందడపు రమాదేవి, యర్నం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి పరితపించిన వ్యక్తి చింతల హనుమంత్

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్.



**కారేపల్లి, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** సింగరేణి మండలం కేంద్రం బీసీ కాలనీకి చెందిన సిపిఐ గ్రామ మాజీ కార్యదర్శి, సింగరేణి గ్రామ మత్స్య శాఖ సొసైటీ మాజీ కార్యదర్శి చింతల హనుమంతు సోమవారం గుండెపోటుతో మరణించినాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి దండు సురేష్ హాజరై హనుమంతు మృతదేహం పై పార్టీ జెండాను కప్పి లాల్ సలాం తెలియజేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని పార్టీ బలోపేతానికి పరితపించిన వ్యక్తి హనుమంతుఅని అన్నారు. నిబద్ధతగల కార్యకర్తని క్రమశిక్షణ కలిగి పార్టీ కోసం పరితపించిన వ్యక్తి, ఆయన పార్టీ స్ఫూర్తితో ఎన్నో పోరాటాలు ఆందోళనలు నిర్వహించాడు అని అన్నారు. పీడిత ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని భౌతికంగా వారు మరణించిన వారి ఆలోచనలు సహజీవంగా ఉంటాయన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామకృష్ణ,మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాస్, వడ్డే వెంకటయ్య, తాత వెంకటేశ్వర్లు, బొల్ల రామస్వామి, చేరికూరి నరసయ్య, నూకల వీరయ్య, మల్లేష్, ఉంగరాల సుధాకర్ తదితరులు ఉన్నారు.